సిద్ధాపూర్ రిజర్వాయర్ పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

రుద్రూర్(వర్ని), డిసెంబర్ 3: వర్ని మండలంలోని సిద్ధాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న రిజర్వాయర్ నాలుగు ఆనకట్టల పనులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రిజర్వాయర్‌తో14వేల ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరు అందుతుందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రేపు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాక

కంఠేశ్వర్, డిసెంబర్ 3: జిల్లా కేంద్రానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం రానున్నారు. నిజామాబాద్‌లోని ఐడీవోసీ కార్యాలయంలో సమీక్షలో పాల్గొంటారు. నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసే సభలో మంత్రి పాల్గొంటారు.

7న ఆటోల బంద్

ఖలీల్‌వాడి, డిసెంబర్ 3: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు ఆటో యూనియన్ల జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో బంద్‌కు సంబంధించిన పోస్టర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. 7న నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, ఆటో యూనియన్ల బాధ్యులు ఎం.సుధాకర్, హన్మాండ్లు, కె.రాములు, శ్రీనివాస్, శివకుమార్, గంగాధర్, నాయకులు సాయిలు, జబ్బార్, విఠల్, మోయిన్, సాయికుమార్, సయ్యద్ రఫీయొద్దీన్, అబ్దుల్ ముజీబ్, మారుతి, నబీ, షేక్ అక్లాస్, సల్మాన్‌ఖాన్, షేక్ సోహెల్, వసీం, బాలాజీ, రాజేందర్, మోహన్ పాల్గొన్నారు.

నేడు సంఘీభావ సభ

సుభాష్‌నగర్, డిసెంబర్ 3 : బంగ్లాదేశ్ హిందువుల రక్షణ కోసం బుధవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాత కలెక్టరేట్ ఎన్టీఆర్ చౌరస్తాలో హిందూ ఐక్య వేదిక అధ్వర్యంలో సంఘీభావ సభ ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి ధార్మిక రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభను విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాల సందర్శన

ఇందల్వాయి, డిసెంబర్ 3: మండలంలోని మల్లాపూర్, లోలం, అన్సాన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలను ఎంపీడీవో లక్ష్మారెడ్డి మంగళవారం సందర్శించారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూచించచారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ధర్పల్లి, నవంబర్ 3: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండలంలోని రామడుగు గ్రామంలో మంగళవారం పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టీయూలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో విద్యార్థి సంఘాల నాయకులు

ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు విద్యార్థి సంఘాల నాయకుల వినతి

డిచ్‌పల్లి, డిసెంబర్ 3: తెలంగాణ యూనివర్సిటీలు ఎల్ఎల్బీ, ఇతర పీజీ కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయాలని, యూనివర్సిటీ స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో ప్రతి సంవత్సరం ఎల్ఎల్బీ, ఇతర కోర్సులకు సంబంధించిన సీట్లు మిగిలినా.. వాటిని ఇతర విద్యార్థులకు కేటాయించకపోవడం దారుణమన్నారు. తద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యూనివర్సిటీలె అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. టీయూలో ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్బీ కోర్సు ప్రవేశపెట్టాలన్నారు. ఉన్న విద్యా మండలి చైర్మన్ స్పందిస్తూ యూనివర్సిటీలో మిగిలిన సీట్ల భర్తీకై అవకాశం ఇస్తారని, హాస్టల్ వసతి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పుప్పాల రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేశ్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, టీయూవీ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి రాంజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అర్బన్ డే

కంఠేశ్వర్, డిసెంబర్ 3: నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం అర్బన్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 128 స్వయం సహాయక సంఘాలకు రూ.10.52 కోట్ల విలువ చేసే చెక్కులు అందజేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 32 మంది సభ్యులకు కోటి రూపాయల చెక్కు పంపిణీ చేశారు. 50 మంది వీధి విక్రయదారులకు స్వనిధి పథకం ద్వారా రూ.15 లక్షల ఆర్థిక తోడ్పాటు కల్పించారు. ఎనిమిది మంది మహిళా ఎంటర్‌ప్రెస్యూర్స్‌ను మహిళా శక్తి పేరిట సన్మానించారు. నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, అదనపు కమిషనర్ శంకర్, డిప్యూటీ కమిషనర్ రాజేందర్, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ రమేశ్, మెప్మా సిబ్బంది, ఆయా బ్యాంకుల మేనేజర్లు, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలి

అధ్యాపకులతో సమావేశమైన డీఐఈవో

కోటగిరి(పొతంగల్), డిసెంబర్ 3: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ మంగళవారం తనిఖీ చేశారు. అధ్యాపకులతో మాట్లాడారు. అధ్యాపకులు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా చదివించాలన్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కైసర్ పాషా, లెక్చరర్లు ఉన్నారు.

రైల్వే లైన్ కాపర్ వైర్ చోరీ నిందితుల అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

వినాయక్‌నగర్, డిసెంబర్ 3: రైల్వే ఎలక్ట్రిక్ పనులకు సంబంధించిన కాపర్ వైర్‌ను దొంగిలించిన ముగ్గురు దొంగలతో పాటు దానిని కొనుగోలు చేసిన మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు రైల్వే పోలీసులు మంగళవారం తెలిపారు. రైల్వే ఎస్సైలు శ్రీనివాస్, సాయిరెడ్డి తెలిపిన ప్రకారం.. మెదక్ జిల్లాలోని లక్ష్మాపూర్ – సమ్నాపూర్ మధ్య రైల్వే ఎలక్ట్రిక్ లైన్‌కు సంబంధించిన 320 మీటర్ల కాపర్ వైరు చోరీకి గురైంది. దీనిపై ఇండుస్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సూపర్‌వైజర్ ప్రవీణ్ నవంబర్ 22వ తేదీన రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టి వైరు చోరీ చేసిన మెదక్ జిల్లాకు చెందిన ముదావత్ అమీన్, ముదావత్ సుభాష్, టేకు సత్యంతోపాటు వైరు కొనుగోలు చేసిన చించోళ్ల సుదర్శన్‌ను అరెస్టు చేసి వారి నుంచి రూ.1.28లక్షల విలువ చేసే వైరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్సై తావు నాయక్, సిబ్బంది గురుదాస్, సలావుద్దీన్‌ను అభినందించారు.

బీడీ కార్మికులకు చేయూత పథకం అమలుచేయాలి

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డిచ్‌పల్లి/నవీపేట, డిసెంబర్ 3: బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వారందరికీ చేయూత పథకం అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కక, ఎమ్మెల్సీ కోదండరామ్‌నకు రాష్ట్ర ప్రతినిధుల బృందం మంగళవారం వినతిపత్రాన్ని అందజేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా.. బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాజన్న, సూర్యం, రాజేశ్వర్, వెంకట్ ఉన్నారు.

దోపిడీని అరికట్టాలి

సిరికొండ, డిసెంబర్ 3: కార్పొరేట్ దవాఖానల్లో దోపిడీని అరికట్టాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, డివిజన్ అధ్యక్షురాలు రమ, పీవైఎస్ జిల్లా అధ్యక్షుడు అనిస్ డిమాండ్ చేశారు. సిరికొండ ప్రభుత్వ దవాఖానలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో వసతులపై సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సిరికొండ దవాఖానలో పరిస్థితులు మెరుగు పరిచేలా ఉన్న తాధికారులు దృష్టి సారించాలని కోరారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

వినాయక్‌నగర్, డిసెంబర్ 3: ఆటో డైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సూచించారు. నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఎస్సై సుమన్‌తో కలిసి ఆటో స్టాండ్ యూనియన్ బాధ్యులు, డ్రైవర్లతో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో డ్రైవర్లు అన్ని డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో తరలించవచ్చని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

పోషకాహారం అందించాలి

ధర్పల్లి, డిసెంబర్ 3: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ మాలతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట గిర్దావర్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

చందూర్, డిసెంబర్ 3: మండలంలోని మేడ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార శాంత మంగళవారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలని సూచించారు. రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు

రుద్రూర్, డిసెంబర్ 3: రుద్రూర్ గ్రంథాలయానికి మంగళవారం కొత్త పుస్తకాలు వచ్చినట్లు లైబ్రేరియన్ శ్రీనివాస్, అసిస్టెంట్ శివరాజ్ తెలిపారు. ఉద్యోగ ప్రకటనలు వెలువడుతున్న నేపథ్యంలో నిరుద్యోగుల సౌకర్యార్థం ఇంగ్లిష్, తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లో ఉన్న 72 కొత్త పుస్తకాలు గ్రంథాలయానికి ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

సిరికొండ, డిసెంబర్ 3: కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–14 హాకీ పోటీల్లో తూంపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి బాదావత్ అఖిల ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ నాగేశ్ మంగళవారం తెలిపారు. ఈనెల 9 నుంచి 13 వరకు మధ్యప్రదేశ్‌లోని మండసోర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి హాకీ పోటీల్లో అఖిల పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల బృందం అభినందించింది.

'ఆశల డిమాండ్లపై అసెంబ్లీలో చర్చించాలి'

మోస్రా(చందూర్) డిసెంబర్ 3: అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఆశ వర్కర్ల డిమాండ్లపై చర్చించాలని ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు మోస్రా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు నన్నేసాబ్, ఆధ వర్కర్లు పాల్గొన్నారు.

అంబంలో గజ్జలమ్మ జాతర

రుద్రూర్, డిసెంబర్ 3: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో గజ్జలమ్మ దేవి జాతర మంగళవారం ప్రారంభమైంది. మొదటిరోజు పోతురాజుల విన్యాసాల మధ్య గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నైవేద్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఉత్సవాలు రెండు రోజులపాటు కొనసాగుతాయని వీడీసీ సభ్యులు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

వినాయక్‌నగర్, డిసెంబర్ 3: అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా ముద్రించిన పోస్టర్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ మంగళవారం వేర్వేరుగా ఆవిష్కరించారు. ఎవరైనా లంచం అగిడితే వెంటనే ఏసీబీ డీఎస్పీ–9154388950, ఇన్‌స్పెక్టర్లు 9154388951, 9154388953 నంబర్లకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్, సీఐలు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

రెంజల్, డిసెంబర్ 3: పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో అశోక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రత్యేకాధికారిణి శ్యామల, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ

పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ

మోర్తాడ్, డిసెంబర్ 3: వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట భీమ్‌గల్ సీఐ నవీన్‌కుమార్, కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి ఉన్నారు.

నేటి నుంచి జాతర

వేల్పూర్, డిసెంబర్ 2: పడిగెల్ గ్రామంలో ఈనెల 4 నుంచి నిర్వహించనున్న ఆదిమల్లన్న జాతర పోస్టరలను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. వీడీసీ సభ్యులు పాక్‌పట్ల గంగారెడ్డి, జక్కల రాజేశ్వర్, మాతపు సాయన్న, మాడవే గంగాకిషన్, చెండి రాములు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Kandhunuri Mamatha** W/o Kandhunuri Bheema Goud, Age 38 Yrs, Occ:Business, R/o H.No.1-1-165/4A/A/1, Vinayak Nagar, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Part of Open Plot No.16 (Towards Western Side) forming part of Survey No.379 of Nizamabad Shivar, Mandal & Dist Nizamabad, situated in Ward No.1, Block No.1 at Vinayak Nagar, Nizamabad admeasuring 83.33 Sq.Yds or 69.67 Sq.Mtrs., within the Municipal Corporation Limits of Nizamabad., Regn. Sub Dist.and Regn.Dist Nizamabad. **As Bounded By: North ::** 20'-0" wide Road, **South ::** Land of Gobburu Saya Reddy, **East ::** Remaining Part of same Plot No.16, **West ::** Land of Neighbours

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

అధికారుల సూచనలు పాటించాలి

నవీపేట, డిసెంబర్ 3: వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి అధిక పంట దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. మండలంలోని జన్నేపల్లి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పంట రుణ మాఫీకి సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి నవీన్‌కుమార్, ఏఈవో పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువతి ఆత్మహత్య

బోధన్ రూరల్, డిసెంబర్3: జీవితంపై విరక్తితో మండలంలోని సంగెం గ్రామంలో యువతి మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సుంకరి మనిషా (18)కు చిన్నతనం నుంచి తల్లిదండ్రులు లేరు. బంధువుల ఇంట్లో ఉంటున్నది. తనకు తల్లిదండ్రులు లేరని మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకుంది. సుంకరి రేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు.

7న ఆటోల బంద్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బోధన్, డిసెంబర్ 3: ఆటో, ట్యాక్సీ, వ్యాన్, క్యాబ్ డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 7న పాటించనున్న బంద్‌కు సంబంధించిన పోస్టర్లను పట్టణంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర నాయకుడు బి.మల్లేశ్ మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. 7న నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

బైక్ దొంగకు ఏడాది జైలుశిక్ష

మోర్తాడ్, డిసెంబర్ 3: ద్విచక్ర వాహనం చోరీ కేసులో మెట్‌పల్లి మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన బోదాసు మహేశ్‌కు ఏడాది జైలుశిక్ష విధిస్తూ ఆర్మూర్ ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ దీప్తి మంగళవారం తీర్పును వెలువరించినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో సమర గంగాజమునకు చెందిన బైక్ చోరీ అయ్యిందని, బాధితుల ఫిర్యాదు మేరకు బోదాస్ మహేశ్‌ను అరెస్ట్ చేసి విచారణ అనంతరం కోర్టులో పోలీసులు అభియోగ పత్రాలు దాఖలు చేశారని తెలిపారు. నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ తీర్పును వెలువరించారని చెప్పారు. కోర్టులో సాక్షాలను ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుళ్లు రామారావు, రాజును ఎస్సై అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రెంజల్, డిసెంబర్ 3: మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు అండర్–19 విభాగంలో రాష్ట్ర స్థాయి నెట్‌బాల్‌లో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఫెరోజ్ హైదర్ తెలిపారు. ఇటీవల సారంగాపూర్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో బీ.వైష్ణవి, అరుణ్, అరవింద్, అజయ్‌కుమార్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్‌తోపాటు పీఈటీ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు మంగళవారం అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.

NT-326605

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాజీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు నివాళి

నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భీమ్‌గల్/ సిరికొండ, డిసెంబర్ 3: భీమ్‌గల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల, సిరికొండ మండలంలోని రావుట్ల జడ్పీహెచ్ఎస్‌లో దేశ మొదటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్‌గల్‌లో కరస్పాండెంట్ షఫీ, మేనేజింగ్ డైరెక్టర్ సన, ప్రిన్సిపాల్ రాధాకృష్ణన్ నాయక్, రావుట్లలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం.బాలయ్య, దేవీసింగ్, ఉమాశేఖర్, పోశెట్టి, శ్రీనివాస రవి, సుధీర్, ప్రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత

ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌లో దవాఖానలో మెటర్నిటీ వార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, డిసెంబర్ 3: విద్యావైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయ నూతన భవనం నిర్మాణానికి ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో బోధన్ మున్సిపల్ కార్యాలయానికి రూ.4 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మిస్తామని వెల్లడించారు.

దవాఖానలో అదనపు గదుల ప్రారంభం

బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా దవాఖానలో నర్సింగ్ కళాశాలకు అదనంగా నిర్మించిన రెండు గదులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఆధునీకరించిన మెటర్నిటీ విభాగాన్ని ప్రారంభించారు. అనంతరం దవాఖాన వైద్యులు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దవాఖానలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దవాఖాన పరిస్థితులను ఎమ్మెల్యేకు డీసీహెచ్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్ వివరించారు.

బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

బోధన్ మండలం పెద్ద మావంది వద్ద వాగుపై అసంపూర్తిగా ఉన్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

బోధన్ పట్టణ శివారులోని మధుమలంచ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలకు చెందిన స్థలాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. 25 ఎకరాల స్థలం అవసరమని ఎమ్మెల్యే అధికారులక